నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- 32 పోలింగ్ కేంద్రాల పరిశీలన
- వసతుల కల్పనపై కలెక్టర్ సంతృప్తి
- విద్యార్థుల సమస్యలపై ఆరా..

8



వనపర్తిలోని బాలికా హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## భద్రత, భరోసా మాది

- స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలి
- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- ఎస్పీ రక్షితా మూర్తి

8



జిల్లా కేంద్రంలో జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ రక్షితామూర్తి



వనపర్తిలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## కామన్‌సెన్స్ లేని కాంగ్రెస్

- ఓటమి భయంతోనే ఈసీకి లేఖ
- అన్నదాతలపై 'హస్తం' అక్కసు
- ఎన్నికల కోసం తెచ్చిన పథకం కాదు
- ఎన్ని ఆటంకాలు సృష్టించినా 'రైతుబంధు' ఆగదు
- 11 విడుతలుగా రూ.72వేల కోట్లు అందించాం
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై మంత్రి ఆగ్రహం

8

'కామన్ సెన్స్ లేని కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.. అన్నదాతలపై హస్తం పార్టీ నేతలు అక్కసు కక్కడం పరిపాటిగా మారింది.. రైతు బంధు పథకం ఎన్నికల కోసం తెచ్చిన పథకం కాదు.. ఇప్పటికే 11విడుతలుగా రైతుల ఖాతాల్లో రూ.72వేల కోట్లు జమచేశాం.. కాంగ్రెస్ నాయకులు ఎన్ని ఆటంకాలు సృష్టించినా రైతుబంధు ఆగదు'.. అని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ నాయకులపై ఫైర్ అయ్యారు. అనంతరం మంత్రి సమక్షంలో హైకోర్టు న్యాయవాది పద్మ బీఆర్ఎస్‌లో చేరారు.

-వనపర్తి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)



వనపర్తి సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని వింటున్న మహిళలు

గులాబీ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొన్నది. గురువారం అచ్చంపేట, వనపర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. జనం నుంచి అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది. ఎక్కడ చూసినా గులాబీ ప్రభంజనం కనిపించింది. సీఎం కేసీఆర్‌ను చూసేందుకు లక్షలాదిగా కదిలిరాగా.. రెండు సభలు జన ఉప్పెనను తలపించాయి. అనుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో కదంతొక్కారు. జనాదరణ చూస్తే వార్ వన్‌సైడే.. అని గులాబీ దళపతి చెప్పగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది. గులాబీ పార్టీ అభ్యర్థుల్లో గెలుపుపై మరింత విశ్వాసం పెరిగింది. గ్రామాలు, పల్లెలు, పట్టణాలు, తండాలు, గూడెలు నీరాజనం పలుకుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. వివిధ పార్టీల నుంచి వలసలు వస్తుండడంతో పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతున్నది. పార్టీశ్రేణులు సమరోత్సాహానికి సై అంటుండగా.. ప్రతిపక్షాలు మాత్రం కారు స్పీడ్‌ను అందుకోలేక కుదేలవుతున్నాయి.

– వనపర్తి (నమస్తే తెలంగాణ) /అచ్చంపేట, అక్టోబర్ 27

# సమరోత్సాహం

### మరింత పెరిగిన బీఆర్ఎస్ గ్రాఫ్

- అచ్చంపేట, వనపర్తిలో సీఎం సభలు సక్సెస్
- రెండుచోట్ల ఉవ్వెత్తున ఎగిసిన అభిమానం
- లక్షలాదిగా కదలివచ్చిన జన ప్రవాహం
- కదంతొక్కుతూ రెట్టింపు సంఖ్యలో రాక
- ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న జనం

4

- బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్..
- జనాదరణతో గెలుపు ఖాయమన్న దళపతి
- ప్రతిపక్షాలు కుదేలు

